# సూర్య

www.suryatelugudaily.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

మంగళవారం | 20 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8




## మహా జాతర భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

2 లో

# నేడు గద్దపైకి జంపన్న



తాడ్వాయి ఫిబ్రవరి 19 న్యూస్ మెజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వేళాయింది ముందుగా సమ్మక్క సారలమ్మలకన్నా ఒకరోజు ముందు జంపన్న గద్ద పైకి రానున్నారు.సమ్మక్క తనయుడు సార్లమ్మ తమ్ముడు పగిడిద్దరాజులు గోవిందరాజుల ఒక రోజు ముందు రోజు జంపన్న సంపెంగ ఒడ్డు పై ఉన్న జంపన్న గద్దపై రానున్నాడు మేడారం జాతరకు వచ్చిన జంపన్న జాతరలోని ప్రత్యేక ఆదరణ కలిగి ఉంది భక్తులు తల్లుల దర్శనానికి మిగతా 2లో..

జంపన్న తర్వాతే తల్లుల రాక

జంపన్న రాక కోసం ఎదురుచూస్తున్న భక్తులు

మేడారంలో మొదలైన పూజ కార్యక్రమాలు

వనదేవతలను దర్శించుకున్న

## రాష్ట్ర డిజిపి రవి గుప్తా

నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం... జాతర నిర్వహణపై సూచనలు



ములుగు, సూర్య ప్రతినిధి/ తాడ్వాయి ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తా సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం నందు సమ్మక్క సారళమ్మ జాతర సందర్శించి వనదేవతలకు మొక్కులు చెల్లించారు. గద్దల ప్రాంగణంలో ఏర్పాట్లను ఈ సందర్భంగా మిగతా 2లో..

రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో కనివిని ఎరుగని రీతిలో

## మేడారం మహా జాతర నిర్వహిస్తాం



తల్లులకు నిలువెత్తు బంగారం మొక్కులు సమర్పణ

రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ ,సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసా రెడ్డి

తాడ్వాయి ఫిబ్రవరి 19 మెజర్ సూర్య: కని విని ఎరగని రీతిలో మేడారం మహా జాతర నిర్వహిస్తామని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న అనంతరం పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి దనసరి అనసూయ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులందరికీ వీఐపీ మిగతా 2లో..



# నేడు గద్దపైకి జంపన్న

మొదటి పేజీ తరువాయి..

ముందు జంపన్న వాగులో అప్పటి సంపెంగ వాగు లో పుణ్య స్థానాలు ఆచరించి సమ్మక్క సార్లములకు దర్శించుకోవడం ఆనవాయితీ. తాడ్వాయి మండలం కన్నేపల్లికి చెందిన పోలబోయిన సత్యం ఆయన తమ్ముడు శ్రీనివాస్ కుమారుడు సురేష్ తో కలిసి సుమారు రెండు లక్షల పైగా ఖర్చులతో జంపన్న ను సంపెంగ వాగు ఒడ్డున ఉన్న గద్దపై చేర్చి జాతర నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం గుర్తించి జంపన్న జాతరను ఘనంగా నిర్వహించాలని పూలబోయిన వంశీయులు కోరుతున్నారు.

## జంపన్న రాకతో మొదలవుతున్న జాతర

మహా కుంభమేళగా చెప్పుకుంటున్న మేడారం మహా జాతర ప్రారంభానికి ముందు జంపన్న ను పోలబోయిన వంశీయులు గద్దెకు తీసుకురావడం ఆనవాయితీ 2024 మహా జాతరకు ఫిబ్రవరి 20న మంగళవారం సాయంత్రం జంపన్న గద్దెపైకి చేరన్నాడు ఆ తర్వాత 21న సార్లమ్మ 22న సమ్మక్క దేవతలు గద్దెకు చేరుకుంటారు. జంపన్న గద్దెను చేరాక బుధవారం సారలమ్మ తమ్ముడా జంపన్న బాగున్నావా అంటూ పలకరించుకుంటూ వాగు నీళ్లలో నడుచుకుంటూ గద్దె పైకి చేరుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

## వనదేవతలను దర్శించుకున్న రాష్ట్ర డిజిపి రవి గుప్తా



మొదటి పేజీ తరువాయి..

పరిశీలించారు. అనంతరం నోడల్ అధికారుల సమావేశంలో జాతర సందర్భంగా డీజీపీ ప్రసంగిస్తూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర సమ్మక్క సారలమ్మ జాతర అని రెండు కోట్లకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రాబోవు నాలుగు రోజులు జాతర నిర్వహణలో చాలా ముఖ్యమని సిబ్బందికి డ్యూటీ పాయింట్ల వద్ద సరైన అవగాహన కల్పించాలని తెలియజేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ జాతర నిర్వహణలో ప్రథమ స్థానం కలిగి ఉంటుందని దానికి అనుగుణంగా సిబ్బందిని కేటాయించి ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్రింది స్థాయి సిబ్బందికి పై అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఆదిలాబాద్ ఎస్పి గౌష్ కాలం, రూపేష్ ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో కనివిని ఎరుగని రీతిలో

# మేడారం మహా జాతర నిర్వహిస్తాం



మొదటి పేజీ తరువాయి..

తరహాలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం కలిపిస్తున్నామన్నారు. ప్రభుత్వం భక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఇప్పటికే దాదాపు 58 లక్షల మంది భక్తులు తల్లులను దర్శించుకున్నారు. రెండు కోట్ల మంది భక్తులు మేడారం రానున్నట్లు అంచనా వేస్తున్నారు.ఆ మేరకే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.గత జాతరలో అనుభవం ఉన్న అధికారులను ప్రత్యేకంగా నియమించామని తెలిపారు.మేడారం వచ్చే భక్తులకు రవాణాకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా 6000 ఆర్ టి సి బస్సులను ఏర్పాటు చేశాం అని తెలిపారు. ఇప్పటి వరకు 17 కోట్ల మంది ఆడబిడ్డలు జీరో టికెట్ తో ప్రయాణం చేశారు. జాతరకు ఆడబిడ్డలకు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల కేటాయింపులో తగ్గట్టు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మేడారం లో దాదాపు 16 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పారిశుద్ద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పారిశుధ్య నిర్వహణకు 4 వేల మంది కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు.270 కిమీ రోడ్డులును అభివృద్ధి చేశామని అలాగే త్రాగు నీరు కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రాబోయే ఇద్దెండ్లలో అమ్మవార్ల దయతో ముఖ్యమంత్రి నాయకత్వం లో ప్రజల కోరికలను నెరవేరుస్తాం అన్నారు. భక్తుల సౌలభ్యం మంత్రి దనసరి అనసూయ దగ్గరవుండి స్వయంగా చూసుకుంటున్నారన్నారు . ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత జరుగుతున్న అతి పెద్ద జాతర, ఇందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని భక్తులు క్రమశిక్షణతో ఆతృత పడకుండా తల్లుల దర్శనం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి దనసరి అనసూయ మాట్లాడుతూ భక్తులు సులభంగా దర్శనం చేసుకొని క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. గత రెండు నెలల నుండే మేడారం కు భక్తులు పోటెత్తారన్నారు. ముందస్తుగా ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు రావడం ఇదే ప్రధమం అని ఆమె అన్నారు. నిరంతరం మేడారం పనులు పర్యవేక్షించిన అధికార యంత్రాగానికి ఆమె ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఆర్ టి సి బస్సులలో జాతర రావాలని మంత్రి భక్తులకు సూచించారు.ఇది రాష్ట్ర పండుగ అని జాతర విజయవంతానికి అందరూ సహకరించాలి కోరారు తల్లుల దీవెనతో



భక్తుల సౌకర్యానికి అందరం సమిష్టిగా కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని మీడియాన ప్రత్యేకంగా కోరారు.జాతర అనంతరం ప్రతి రూపాయి లెక్క ప్రజలకు తెలియజేస్తాం . మేడారం లో శాశ్వత పనులు చేపడతాం అన్నారు. తల్లుల కీర్తి ప్రతిష్టలు శిలాశాసనం చేసి చరిత్ర లికించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లా అధికారులందరు జాతరలో విధులు నిర్వహిస్తునందున గ్రామాల్లో మంచి నీటి ఇతర సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు స్థానిక నాయకులు చొరవ తీసుకోవాలి,ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో వారి వెంట సమాచార పౌర సంభంధాల శాఖా ప్రత్యేక కమీషనర్ హనుమంత రావు, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠీ తదితరులు ఉన్నారు.

# మహా జాతర భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

తాడ్వాయి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.శనివారం మేడారం హరిత హోటల్ లో అర్ డబ్లు ఎస్, ఎలక్ట్రిసిటీ అధికారుల తో మంత్రి సమీక్ష సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క.సారలమ్మ జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. త్రాగు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.మరుగుదొడ్లు ఉన్నచోట ప్లాస్టిక్ బకెట్స్ ను అదనంగా ఏర్పాటు చేయాలన్నారు.పార్కింగ్ ప్రదేశాలు,మరుగుదొడ్లు లను సూచించేందుకు బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.మంచినీటి సరఫరాకై ఏర్పాటు చేసిన ట్యాన్కులో వాటర్ నిడుగా ఉండేలా ఎప్పటి కప్పుడు పర్య వెక్షించలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టరు శ్రీజ,ఆర్ డి ఓ



సత్య పాల్ రెడ్డి, ఆర్ డబ్లు ఎస్, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి విగ్రహావిష్కరణ



పర్వతగిరి (ఫిబ్రవరి 19 )సూర్య న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1987-88 10వ తరగతి విద్యార్థులు అందరూ కలిసి తాము చదువుకున్న పాఠశాల లో జ్ఞాన సరస్వతి విగ్రహం ఏర్పాటుకు శ్రీకరం చుట్టారు. సోమవారం రోజున పాఠశాల హెచ్ఎం రమేష్ అధ్యక్షతనలో పూర్వ విద్యార్థులు విగ్రహావిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏకాంతం చీమల బిక్షపతి పాక రమేష్ రవి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడిగా బానోత్ రవీందర్ నాయక్



కొత్తగూడ, ఫిబ్రవరి 19 ( మేజర్ న్యూస్ ( సూర్య): తెలంగాణ వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడిగా కొత్త గూడ మండలం లో ని ముష్మి గ్రామనికి చెందిన బానోత్ రవీందర్ ను నియమించి నట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా బానోత్ రవీందర్ మాట్లాడుతూ వినియోగదారుడికి రోజు రోజుకి అన్యాయం జరుగుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, ఇంటి సామగ్రి, వంట సామగ్రి ఇలా అన్నిటిలోనూ వినియోగదారులకి జరుగుతున్న మోసాలను అరికట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మండల అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిపిఆర్ఓ

భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా నూతన డిపిఆర్ఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు సోమవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నర్సరీలో పెంచే మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



గణపురం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య:గ్రామాలలోని నర్సరీల్లో పెంచే మొక్కల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామానికి ఒక నర్సరీ ఏర్పాటు చేశామని నర్సరీలో పెట్టిన ప్రతి మొక్క బతికే విధంగా చూడాలని ,ఉదయం, సాయంత్రం నీటిని పట్టడం వల్ల మొక్కలు ఎదుగుతాయని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు ఇప్పటినుండే నర్సరీలో మొక్కలు బ్రతికించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ ,ఫీల్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో శంకర్



పర్వతగిరి( ఫిబ్రవరి 19) సూర్య న్యూస్ : ఈరోజు హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పర్వతగిరి మండల నూతన ఎంపిడివో గా నియమితులైన శంకర్ నాయక్ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు . ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, ఎంపిటిసి పర్వతగిరి బొట్ల మహేంద్ర, ఎంపిటిసి వడ్లకొండ అత్తి రేవతి కుమార్, సరోజన, లచ్చు నాయక్ ఎంపీటీసీ సోమవారం కుందూరు వెంకటరెడ్డి మరియు రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్ బూత్ కన్వీనర్ ఇనగంటి సాంబశివరావు తో పాటు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి (ఫిబ్రవరి 19 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని పెద్ద తండా పంచాయితీ మాజీ సర్పంచ్ భూక్య బాలు నాయక్ కుమారుడు డాక్టర్ మహేందర్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వధూవరుల ను మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు. ఆశీర్వదించారు ఆయనతో పాటు ఎంపీపీ కమలా పంతులు జిల్లా కో అప్టేట్ సభ్యులు మహమ్మద్ సర్వర్ పాల్గొన్నారు.

# గవద బిళ్లలు - అశ్రద్ధ చేయవద్దు

## డాక్టర్ మోహన్ నాయక్

కేసముద్రం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): గత మూడు వారాలుగా తెలంగాణ రాష్ట్రం లో చాలా చోట్ల గవద బిళ్లలు వ్యాధి కనిపిస్తున్నదని, గవద బిల్లల వ్యాధిని అశ్రద్ధ చేయవద్దని డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు.కేసముద్రం స్టేషన్ లోని ఉప్పరపల్లి రోడ్డు,భారత్ పెట్రోలు పంపు ఎదురుగా శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ అండ్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ తెలిపిన వివరాల ప్రకారం..గవద బిళ్లలు వ్యాధిని సాధారణంగ చెంప గడ్డలు అంటారని, ఇంగ్లిష్ లో మంప్స్, వైద్య పరిభాషలో అక్యూట్ వైరల్ పారోటైటిస్, ఎపిడెమిక్ పారోటైటిస్ లేదా పారోటైటిస్ అంటారని తెలిపారు. ఈ వ్యాధి ఆడ, మగ, పిల్లలు, పెద్దలు ఎవరిలోనైనా రావచ్చునని, గవద బిళ్లల వ్యాధికి మంప్స్ వైరస్ (ఎం యు వి) కారణమని, ఉమ్మి, శ్లేష్మం, తుంపరల ద్వారా వ్యాధి వ్యాప్తి జరుగుతదని తెలిపారు. ఒక రోగి నుండి పన్నెండు మంది కొత్త వ్యక్తులకు వ్యాధి సోకవచ్చునని, పారోటైటిస్ కు లాలాజల గ్రంథుల శోఫ అని అర్థమని, ప్రతి వ్యక్తికి లాలాజల గ్రంథులు మూడు జతలు ఉంటాయని, ఒక జత చెవుల ముందు వైపు, మరొక జత దవడల కింద, ఇంకొక జత నాలుక దిగువన ఉంటయని డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. ఈ మంప్స్ ఒక ప్రక్క లేదా రెండు ప్రక్కల రావచ్చునని, చెవుల ముందు నుండి దవడ కింది దాక వాపు నొప్పి, దవడ కీలు నొప్పి ఉంటయని జ్వరం, నిస్త్రాణ, అరుచి ఇతర లక్షణాలు ఉంటాయని తెలిపారు. కొందరిలో క్లోమం, కీళ్లు, వృషణాలు, అండాశయాలు, మెదడు, చెవి వంటి ఇతర అవయవాల మీద కూడ ప్రభావం పడుతదని, కౌమార దశలో చెంప గడ్డల వలన భవిష్యత్తులో వంధ్యత్వం వచ్చే ప్రమాదం ఉన్నదని డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు.బాధితుల లక్షణాలను బట్టి ప్రత్యేక పరీక్షలు లేకుండనే వ్యాధి నిర్ధారణ చేయవచ్చునని, చికిత్స కూడా లక్షణాలను బట్టి ఉంటదని, సాధారణంగ నొప్పి నివారణ ఔషధాలు, ఇతర అవయవాలు ప్రభావితమై నప్పుడు ప్రత్యేక ఔషధాలు ఈయవలసి ఉంటదని పేర్కొన్నారు. ఇది వైరస్ వల్ల వచ్చే వ్యాధి కనుక ఆంటీబయోటిక్స్ తో ప్రయోజనం ఉండదని నొప్పి ఉన్న చోట వేడి కాపడం వల్ల ఉపశమనం లభిస్తదని, మెత్తటి వేడి వేడి



ఆహారం తీసుకోవటం మంచిదని,జావ వంటి ద్రవాహారం, నీరు ఎక్కువ తీసుకోవలేనని, శీతల పానీయాలు, పుల్లని పండ్లు, పండ్ల రసాలు తీసుకోవద్దని,వ్యాధి మామూలుగ ఒక వారంలో తగ్గిపోతదని,కొందరిలో మాత్రం కొన్ని శాశ్వత దుష్పరిణామాలు మిగిలి పోవచ్చునని, ప్రాణహాని అరుదు అని డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. వ్యాధిగ్రస్తులు తమ నుంచి ఇతరులకు వ్యాధి సోకకుండా సామాజిక బాధ్యత తీసుకోవలేనని, క్లోర్ హెక్సిడిన్ ద్రవంతో నోటిని రోజుకు కనీసం రెండు సార్లు బాగా పుక్కిలించవలెనని, ప్రయాణాలు చేయవద్దని, వారం పాటు మిగతా వారితో కలువకుండ ఐసొలేశన్ పాటించాలని, మాస్క్ ధరించాలని డాక్టర్ మోహన్ నాయక్ సూచించారు. ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలు: వైద్య కళాశాలల నుంచి బృందాలను ఆయా ప్రాంతాలకు పంపి నమూనా పరీక్షలు చేయించి వ్యాధికారక సూక్ష్మజీవిని గుర్తించాలని, ఆరోగ్య శాఖ ద్వారా జనాలకు వ్యాధి గురించి అవగాహన కలిగించి, బాధితులకు చికిత్స అందించాలని. ప్రజలకు ఆరోగ్య మార్గదర్శకాలు జారీ చేయవలెనని డాక్టర్ మోహన్ నాయక్ సూచించారు. పాఠశాలలు, కార్యాలయాలు, ఇతర పని ప్రదేశాలు, సభలు, జాతరలు, ప్రయాణాలు, మనుషులు ఉండే అంతట పాటించవలసిన జాగ్రత్తలు అమలు చేయ వలెనని, ఇంటిగ్రేటెడ్ డిసీస్ సర్వెయిలన్స్ ప్రోగ్రామ్ లో మంప్స్ ను చేర్చి కేస్ ల సంఖ్యను ఎప్పటికప్పుడు సేకరించాలని,ఇది వాక్సిన్ ద్వార నివారించ కలిగిన వ్యాధి కనుక సామూహిక వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలని, నేషనల్ ఇమ్యునైసేషన్ షెడ్యూల్ లో ఎం ఎం ఆర్ వాక్సిన్ ను చేర్చ వలనని డాక్టర్ మోహన్ నాయక్ కోరారు.

### హైకోర్టు ఉత్తర్వుల మేరకు జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్లకు

## ఉద్యోగ భద్రత (ఎంటీఎస్) కల్పించాలి



కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'త్రిమెన్ కమిటీ' ద్వారా ఎన్నికై గత 10 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను హైకోర్టు జీవో నంబర్ 28131 /2023 ఉత్తర్వుల ప్రకారం ఎం టీ ఎస్ (మినిమమ్ టైం స్కేల్ ) ద్వారా ఉద్యోగ భద్రత కల్పించా లని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు గెస్టు లెక్చరర్స్ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ తెలిపారు. సోమవారం గడ్డం రాజశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్ నేర్చుత్వంలో ఆదివారం సీయం రేవంత్ రెడ్డి ఆఫీసులో, తెలంగాణ ఉద్యమ రథసారథి ఎమ్మెల్సీ కోదండరాం సార్ కు,కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కి హైకోర్టు ఆర్డర్ కాపిని అందజేయగా,మీ సమస్య న్యాయ బద్ధమైంది మీకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మహబూబా బాద్ జిల్లాలో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 21మంది పని చేస్తున్నామని, గత 10 సంవత్సరాల నుంచి ఇంటర్ విద్య వ్యవస్థలో సమర్ధవంతంగా పనిచేస్తు ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచుతు ,రికార్డ్ స్థాయిలో ఇంటర్ రిజలట్స్ తెప్పించడములో గెస్టు లెక్చరర్స్ కృషి బలమైందని రాజశేఖర్ అన్నారు. ప్రస్తుత నేటి ప్రజా ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కగా పరిపాలిస్తు ప్రజలకిచ్చిన హామీలను నెరవేస్తుందని, ఎలక్షన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారము అతిథి ఆధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రకారం ఎం టీ ఎస్ గా మార్చాలని, మేధావులు, విద్యావేత్తలు విజ్ఞప్తి చేస్తున్నట్లు గడ్డం రాజశేఖర్ పేర్కొన్నారు.



## మేడారం మహా జాతరకు ఆర్టీసీ,సేవలను,వినియోగించుకోండి

### సురక్షిత ప్రయాణం చేయండి

### నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి

కొత్తగూడ, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య): ఆసియా ఖండంలో అతి పెద్ద ఆదివాసి గిరిజన కుంభమేళ మహాజాతరా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క. ఆదేశాల మేరకు కొత్తగూడ నుండీ మేడారం వరకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ డిఫో నర్సంపేట వారు నూతన బస్సు సౌకర్యం కల్పించ్చారు ఈ అవకాశన్ని భక్తులు ( ప్రయాణికులు ) ఆర్టీసి సేవలు వినియోగించుకోవాలని, మహిళల లకు, మహాలక్ష్మి పథ కింద ఉచిత ప్రయాణం, మగవారికి, టికెట్స్ ( పెద్దలకు) 300 రూపాయలు, చిన్నవారికి 180 రూపాయలు, టికెట్స్ నిర్ణయించారని, నర్సంపేట ఆర్టీసీ డిఫో మేనేజర్ ప్రసూన లక్ష్మి అన్నారు. కొత్తగూడలో బస్సులు ప్రయాణం,కోసం, ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వజ్జ సారయ్యాజడ్పీటీసీ పులుసూ పుష్పలత శ్రీనివాస్, ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ సుంచ హైమావతి లక్ష్మి నారాయణ, యాప అశోక్, చల్లా నారాయణ రెడ్డి టిపీసీసి నాయకులు, బానోత్ రూప్సింగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిలావణ్య వెంకన్న జిల్లా నాయకులు, సుంకరబోయిన మొగిలి బ్లాక్ అధ్యక్షులు, స్థానిక మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, ఉపాధ్యక్షులు వెలుదండి వేణు, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, యాకుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు పరిష్కారం చూపాలి



### కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి, టౌన్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 26 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

హైదరాబాద్ లోని ప్రజా భవన్ నుండి సిఫార్సులు చేసిన ప్రజా సమస్యలకు వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ అటవీ ప్రాంతంలో బయ్యారం అటవీ ప్రాంతంలో కూంబింగులను నిలిపివేయాలి

### కొండన్నను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

### న్యూడెమోక్రసీ,మహబూబాబాద్ జిల్లా నాయకులు బుర్కా వెంకటయ్య

కొత్తగూడ ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ స్థానిక కామ్రేడ్ పాలు అడుగు కృష్ణ స్మారక భవనంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరియు బయ్యారం అటవీ ప్రాంతంలో పోలీసు అదనపు బలగాలతో తరచు కూంబింగులు నిర్వహిస్తుంది .దీంతో అటవీ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ కూంబింగులలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ దళ





సభ్యుడు కామ్రేడ్ కొండన్నను అరెస్టు చేశారని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బుర్కా వెంకటయ్య ఆరోపించారు. ఇప్పటికీ కొండన్న ఆచూకీ తెలియకుండా ఉంచడం సరైంది కాదని కొండన్న ను వెంటనే పోలీసులు కోర్టులో హాజరు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రశాంత జీవనానికి అగాతం కలిగించవద్దని వారు విజ్ఞప్తి చేశారు . ఇప్పటివరకు ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు నిర్వహిస్తున్న కూబింగ్ ను వెంటనే ఆపాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలన అంటూనే ప్రజా ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకురాలు కామ్రేడ్ ఆగబోయిన నర్సక్క పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు యాదగిరి యుగంధర్, దేవులపల్లి మంగన్న , పోతుగంటి లక్ష్మయ్య, వెంకన్న, నారాయణరెడ్డి పిన్నింటి, రామచంద్రు, రమ, పి వై ఎల్ మండల నాయకులు గోగ్గల రాంబాబు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి షిరిడి సాయినాథుని ప్రసాదం అందజేత



ఆత్మకూర్ ఫిబ్రవరి 19,(సూర్య న్యూస్): పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం ఆత్మకూరు మండల పిఏసిఎస్ చైర్మన్ ఏడుకొండ రవీందర్ గౌడ్ మండల నాయకులు షిరిడి సాయిబాబాను మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలోగత వారం రోజుల క్రితం షిరిడి సాయిబాబాను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు షిరిడి సాయినాధుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను సేకరించి సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సాయినాధుని తీర్థ ప్రసాదాలను అందజేశారు. రేవూరిని కలిసినవారు జిల్లా నాయకులు రేవురి జెలేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, మండల కిసాన్ సెల్ రేవూరి జైపాల్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ ఓ అంబరీష



నెల్లికుదురు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్(సూర్య): ప్రాథమిక ఆరోగ్యకేంద్రవిధి విధానాలపై పర్యవే క్షించడం జరిగిందనిజిల్లాఉన్నత వైద్యాధికారి అంబరీష అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిఎంహెచ్వో అంబరీష ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అనంతరం డాక్టర్ అంబరీష మాట్లాడుతూప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిహాజరు పట్టికనుతనిఖీ చేసామనిఅన్నారు. డెలివరీ కోసం వచ్చినపేషంట్ కినార్మల్ డెలివరీ పైఅవగాహన కల్పించామనిఅన్నారు.వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికినాణ్యమైన వైద్యంఅందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల కుసూచిం చారు. వారి వెంటప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇరుగురాల వంశీకృష్ణ,హెచ్ ఈ ఓ వెంకటే శ్వర్లు, సూపర్వైజర్ గోపు రవి,ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు ఉన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బారాస నాయకులు



గూడూరు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : నూతనంగా వచ్చిన తహసిల్దార్ శ్వేతా మేడం ను మండల. బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ మండల కమిటీ నాయకులు సోమవారం రోజున కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు గూడూరు మండల ప్రజలకు సంబంధించిన సమస్యలపై రెవిన్యూ శాఖకు సహకరిస్తామని విన్నవించుకున్నారు ఏజెన్సీ మండలం అయిన గూడూరు ప్రాంతంలో సమస్యలు ఎక్కువగా ఉంటాయని వాటిని పరిష్కరించాలని తెలిపారు. .ఈ కార్యక్రమంలో గూడూరు టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్యాదవ్ టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం సీనియర్ నాయకులు వల్లపు శ్రీనివాస్ మాజీ టౌన్ అధ్యక్షులు ఎదునూరి వెంకన్న ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య సీనియర్ నాయకులు బెజ్జం రమేష్ సంపంగి రామన్న టౌన్ ఉపాధ్యక్షులు మండల కుమార్ మాలోతు రాజారాం ఎం డి హైమద్. భూక్య జాన్. నాయక్ బానోత్. పాల్గొన్నారు.



# ప్రజల భద్రతే మా లక్ష్యం

### ఎస్ఐ ప్రసాద్

### జాతీయ రహదారి ఆనుకొని ఉన్న రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు

ఆత్మకూరు : ఫిబ్రవరి 19, (సూర్య న్యూస్): ప్రజల భద్రత పోలీసుల లక్ష్యమని ఆత్మకూరు ఎస్ఐ ప్రసాద్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని హైవేను అనుకోని ఉన్న రహదారులను వారు పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న స్థలాల దగ్గర స్పీడ్ బ్రేకర్లు పోయించడం జరిగిందని తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మేడారం జాతర సమీపిస్తున్న సందర్భంగా జాతీయ రహదారి 163 పై వాహనాలు రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున గ్రామంలో హైవె ను అనుకోని ఉన్న రహదారులు పై తారుతో స్పీడ్ బ్రేకర్లు వేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని , రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

# శిధిలావస్థలో ఉన్న పురాతన శివాలయాన్ని నిర్మించాలి



గూడూరు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని అయోధ్యపురం గ్రామం లో కొన్ని వందల ఏండ్ల నాటి కాకతీయుల కాలం నాటి 13వ శతాబ్దానికి చెందిన శివాలయం శిధిలావస్థలో ఉందని.గతంలో అక్కడ శివాలయం ఉండేది అని పూర్వీకులు చెప్పేవారని కాల క్రమేణ ఎవరు పట్టించుకోక పోవడంతో శిధిలావస్త కు చేరింది సోమవారం రోజున అద్దిపురం గ్రామస్తులు ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తుండగా అక్కడ పురాతన నంది విగ్రహం బయట పడింది. పురాతన రాతి కట్టడాలు ఉన్నాయి గ్రామస్థులు శిధిలావస్థలో ఉన్న ఆలయంను మళ్లీ పున నిర్మించుకోవాలని గ్రామస్థులు అంతా నిర్ణయించు కున్నారని. దేవాదాయ శాఖ అధికారులకు విషయం తెలుపగా సోమవారం రోజున పురాతన శివాలయం ను ఆ పరిసరాలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నందనం కవిత సందర్శించి అక్కడి శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పురాతన ఆలయం ను దేవాదాయ ధర్మాదాయ శాఖ లో రిజిస్ట్రేషన్ చేసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని వారిని గ్రామస్తులు కోరగా . వారు ఆలయ ప్రదేశాన్ని చూసి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బీరవెళ్ళి భరత్ కుమార్ రెడ్డి, కంకటి ఉప్పలయ్య, గాదె అగారెడ్డి , బోల్లం సాంబమూర్తి , మాజీ సర్పంచ్ తులసీరామ్ నాయక్ . కంకటి ముక్తిశ్వర్ గౌడ్ , గ్రామ ప్రత్యేక అధికారి , పొగాకు వేంకటేశ్వర్లు, కుడికల గోపాల్, భీమగని యాదగిరి, కోల శ్రీధర్ లు పాల్గొన్నారు.



# నూతన వదువరులను ఆశీర్వదించిన దొంతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముత్యాల శ్రీనివాస్ తమ్ముడు ముత్యాల శ్రీధర్–మనస్వి దంపతుల పెళ్లి రిసెప్షన్ వేడుకలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దన రమేష్, కత్తి కిరణ్, వైనాల అశోక్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ అమిరుద్దీన్, భూక్య భాస్కర్, బిసి సెల్ అధ్యక్షులు తలెబోయిన రాజు,సీనియర్ నాయకులు కామగోని సారంగపాణి,సూరయ్య, భూషణబోయిన ఐలయ్య,తాళ్లపెల్లి స్వామి,చేలగోల రాజు,ముదిగొండ బాబు,కడిదెల రాజుకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): అనారోగ్యంతో మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం పరామర్శించారు. చెన్నా రావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది దొంతి సాంబయ్య గౌడ్ తల్లి కొంరమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలిసిన రమేష్ గౌడ్ దొంతి సాంబయ్య గౌడ్ స్వగృహంకు వెళ్లి పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరు హరిప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, డివిజన్నాయకులు దొంతి సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి జైలు కి తరలింపు: ఎస్ ఐ సతీష్



నర్సింహులపేట ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్. గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని జైలు కు తరలింపు. ఎస్ ఐ సతీష్. పెద్దనాగారం గ్రామ పంచా యితీ వర్కర్ కొమ్ము వెంకన్న శనివారం రోజున సుమారు ఉద యం 7.30 గంటల సమయం లో మిషన్ భగీరథ గేట్ వాల్ తిప్పి ఇంటికి వెళ్తున్న క్రమంలో జిల్లోజు నాగేంద్ర చారీ సన్నాఫ్ సుదర్శన చారీ అనే వ్యక్తి తన ఇంటికి నల్లా నీళ్ల రావడం లేదని దానికి కొమ్ము వెంకన్న కారణం అని కొమ్ము వెంకన్న చేతిలో వున్నా గేట్ వాల్ రాడ్ తీసుకొని గాయపర్చినాడు. కొమ్ము వెంకన్న పిర్యాదు పై కేసు నమోదు చేసి నాగేంద్ర చారీ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ, హెర్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## సీఎం దృష్టికి తీసుకొని వెళ్తా

### -ఎమ్మెల్యే మురళి నాయక్

### -2008లో సెలెక్ట్ అభ్యర్థుల వేడుకోలు



మహబూబాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్(సూర్య): డీఎస్సీ 2008లో సెలెక్ట్ అయి నష్టపోయిన అభ్యర్థుల సమస్యను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి ఉద్యోగాలు వచ్చే విధంగా చూస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ అన్నారు. డీఎస్సీ 2008లో సెలెక్ట్ అయి నష్టపోయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని గౌరవ హైకోర్టు ఫిబ్రవరి 8న తీర్పు ఇచ్చిందని డీఎస్సీ 2008లో సెలెక్ట్ ఐనా అభ్యర్థులు తీర్పు కాపీని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ కు సోమవారం అందజేశారు. తమకు త్వరగా ఉద్యోగాలు ఇప్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా చూస్తామని అభ్యర్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులు బాబు రెడ్డి, షరీఫ్, ప్రభాకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నుండి మేడారంకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

### ప్రారంభించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి



ఆత్మకూర్ ఫిబ్రవరి 19, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రం నుండి మేడారం జాతర కు వెళ్లేందుకు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఎంపీడీవోశ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ రాణిగంజ్ డిపో చెందిన బస్సుల ద్వారా మేడారంకు భక్తులను తరలిస్తున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాణిగంజ్ డిపో మేనేజర్ లక్ష్మిధర్మ అసిస్టెంట్ మేనేజర్ రామారావు, సిఐ జర్నల్ మల్లయ్య సూపర్వైజర్లు సి ఎస్ రెడ్డి రవీందర్ రెడ్డి, సీఆర్సీ ధర్మేందర్ ,కండక్టర్ జీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరిక్షా పోటీలు



మహాదేవపూర్ ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రైవేట్ పాఠశాల తో పాటు కాళేశ్వరంలోని ఆశ్రమ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరిక్షా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కొరకు ఈ ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతుందని పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఒత్తిళ్లకు లోనివకుండా పదవ తరగతి పరీక్ష లో 10/10జి పి ఏ సాధించాలని కోరారు. గత 25సంవత్సరాలు గా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఐ ఐ టి చుక్క రామయ్య అధ్యక్షతన ప్రతిభ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఈ ప్రతిభ పరీక్ష పోటీలను నిర్వహించినట్లు రాజు కుమార్ తెలిపారు. ఈ ప్రతిభ పరీక్ష పోటీలకు సహకరించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి, 19,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల సమస్యలను తక్షణం స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా అధికారులని ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో ని సమావేశమందిరం లో ప్రజావాణి నిర్వహించి 84 విజ్ఞప్తులు స్వీకరించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సుతారపు సరళ సర్వే నెంబర్ 551 /12సి లో 3ఎకరాలు అసైన్డ్ భూమి కొనుగోలు చేసి 25 సంవత్సరాలు అయ్యిందని పట్టా ఇవ్వాలని, మరిపెడకు చెందిన మారం రాజు వెంకట అప్పారావు దరఖాస్తు ఇస్తూ 405, 406 లలోని 5 ఎకరాలు తనకు విక్రయించిన కొమ్ము సత్యనారాయణనే తన పేరుపై పట్టా చేయించు కున్నారని, జిల్లాలోని చెరువులు, కుంటలు లలోని అక్రమ కట్టడాలు తొలగించాలని తోట యాదగిరి , శ్రీను, గురుమూర్తి దరఖాస్తు అందించారు. పి.అనంత్ సీరోలు లోని 65,66 లలో సర్వేయర్ కొందరితో కుమ్మక్కయి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కురవి మండలం రాజోలు లో ఎస్.కే.సైదులు ముస్లిం మైనారిటీ లమని, వచ్చే రంజాన్ కు ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తులు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో అందించిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేసిన లింగారెడ్డి

నర్సింహుల పేట ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్. సోమవారం మండలంలోని మోడల్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం ప్రత్యేక తరగతులు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతో అల్పారంగా పౌష్టికాహారం విద్యార్థిని విద్యార్థులకు అందించే లక్ష్యంగా పడమటిగూడెం గ్రామానికి చెందిన ఈర్రి లింగారెడ్డి సుమారు నాలుగువేల రూపాయల స్నాక్స్ ప్రిన్సిపల్ ఆనందబాబు సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసించాలని ఈసారి మానుకోట జిల్లాలో మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మంచిర్యాంకులు సాధించి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు. విద్యార్థులకు ప్రస్తుతం, గతంలో కంటే మెరుగ్గా వస్తువులు ప్రభుత్వం కల్పిస్తున్నాయని దానిని ఉపయోగించుకుంటూ ముందుకు సాగాలని ఉన్నత రంగాలలో ఎవరికి నచ్చిన రంగంలో వారు వెళ్లే విధంగా ఇప్పటినుండి ఒక లక్ష్యాన్ని ఆమార్చుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు గౌని యాదగిరి, దోమల యాదగిరి, చిర్రసతీష్, కసా యకన్న, అనిల్ కుమార్ యాదవ్,కొంపల్లి యకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



గూడూరు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్( సూర్య): మండలంలో సోమవారం రోజున శివాజీ జయంతి సందర్భంగా మండల శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా సనాతన శివాలయం నుండి మొదలుకొని మండలంలో ప్రతి వీధి వీధి తిరుగుతూ గూడూరు సెంటర్లో చత్రపతి శివాజీ మహారాజ్ కు పాలాభిషేకం శివాజీ యువసేన సభ్యులు ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ పెసరి శివ మెరుగు నరేష్ శివాలయం ప్రధాన అర్చకులు భాను ప్రకాష్ శాస్త్రి పింగిలి శ్రీనివాస్ రాచమల్ల వెంకన్న శివాజీ యువసేన సభ్యులుమురళి వంశీ రాజు శివ మనోజ్ శాంతివర్ధన్ అఖిల్ సాయి నితిన్ మనోజ్ వంశీ మహేష్ ప్రణయ్ శ్యామ్ వెంకటేష్ అజయ్ అక్షయ్ సంతోష్ లు పాల్గొన్నారు

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్



మహాదేవపూర్. ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య, మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో సైన్స్ నోడల్ అధికారి మడక మధు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జి. రాంచరణ్. మొదటి బహుమతి సాధించాడు.సూరారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అభినేష్, విగ్నేశ్ లు సంయుక్తంగా రెండో బహుమతి సాధించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అనిల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీలు మాదిగలకు

# రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



### కాంగ్రెస్ పార్టీ కనీసం 6 ఎంపీ సీట్లు ఇవ్వాలి

### వరంగల్ పార్లమెంటు సీటు మాదిగలకే ఇవ్వాలి

### మాదిగ విద్యావంతుల వేదిక కేయూ కన్వీనర్ గజ్జల మల్లేష్ మాదిగ

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఆరు ఎంపీ సీట్లను కేటాయించడంతోపాటు వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించి మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మాదిగ విద్యావంతుల వేదిక కేయూ కన్వీనర్ గజ్జల మల్లేష్ మాదిగ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లేష్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న రాజాధికారం నిర్మించబడాలంటే కనీసం ఎస్సీ సామాజిక వర్గం నుండి వివిధ రాజకీయ పార్టీలు టికెట్ ఇచ్చే విషయంలో కోట్ల రూపాయలను పక్కన పెట్టి మెరిట్, నిజాయితీ విద్యా అర్హతలను బట్టి అంబేద్కర్ ఆలోచన పట్ల సేవా దృక్పథం ఉన్న వారిని ఏలాంటి అవినీతి చేయకుండా తన జాతి కొరకు పని చేస్తున్న ఎస్సీ ప్రయోజనాల కొరకు పని చేసే అత్యంత విద్యావంతులైన వారికి టికెట్ ఇవ్వాలని మాదిగ విద్యావంతుల వేదిక కాకతీయ యూనివర్సిటీ కమిటీ పక్షాన కోరుతున్నామన్నారు.జనాభా దామాషా ప్రకారం అత్యంత జనాభా కలిగిన మాదిగలకు తెలంగాణ పార్లమెంట్లో మూడు సీట్లు కాకుండా అధిక సీట్లు కేటాయించి మాదిగ జాతికి న్యాయం చేయాలని కోరారు.

పూర్వీకుల నుండి ఇప్పటివరకు యావత్తు మాదిగ జాతి బిడ్డలు అందరు కాంగ్రెస్ లోని పనిచేస్తున్నాం అలాంటి మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద వీరస్వామి, డాక్టర్ ప్రేమ్ కుమార్, మంద నరేష్ మనోహర్, డాక్టరు వడ్డేపల్లి మధు, డాక్టర్ దామెర బిక్షపతి, డాక్టరు ఒంటేరు రవీందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టరు ఆకునూరు సుదయ, విద్యార్థులు శ్రీనాథ్, అనిల్ , సూర్య కుమార్ ,శ్రావణి శ్రావణి ,కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# అనేక ప్రజా ఉద్యమాలకు వేదిక బుద్ధ భవన్

### పునర్నిర్మాణంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా

### పార్లమెంట్ ఎన్నికల్లో లోపు పూర్తి చేస్తాం

### అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తాం

### బుద్ధ భవన్ పునర్నిర్మాణ

### పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : అనేక ప్రజా ఉద్యమాలకు బుద్ధ భవన్ వేదికగా మారి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కుమార్ పెల్లిలో 40 లక్షల రూపాయలతో చేపట్టే బుద్ధ భవన్ పునర్నిర్మాణ పనులను స్థానిక కమిటీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ భగవాన్దాస్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ నిర్మాణం చేపట్టిన బుద్ధ భవన్ ఎంతో చారిత్రాత్మకమని అన్నారు. బుద్ధ భవన్ పునర్నిర్మాణంలో తను భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బుద్ధ భవన్ పునర్నిర్మాణ పనులు పార్లమెంట్ ఎన్నికల లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు మంజూరు చేసిన 40 లక్షల కాకుండా మరిన్ని నిధులు అవసరమైతే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మి, శ్రీమాన్, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్, బుద్ధ భవన్ అభివృద్ధి కమిటీ కార్యదర్శి వంగాల సుదర్శన్, బుద్ధ భవన్ పంచ్ కమిటీ అంకేశ్వరపు సారయ్య, బుద్ధ భవన్ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు బిఆర్, లెనిన్, కార్యదర్శి గోకారపు శ్యామ్ కుమార్, బుద్ధ భవన్ యువజన విద్యార్థి నాయకులు యాళ్ల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.






# మానుకోట ఎంపీ టికెట్

# రాయపురపు సాంబయ్యకు ఇవ్వాలి

### ఎరుకల కులస్తులు డిమాండ్

గూడూరు ఫిబ్రవరి 19; మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ రాయపురపు సాంబయ్యకు ఇవ్వాలని ఎరుకల కులస్తులు డిమాండ్ చేస్తున్నారు. గూడూరు మండలంలోని గుండెంగ గ్రామంలో ఎరుకల కులస్తుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అంగడి జంపయ్య కోట్ల రవి మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ రాయపురపు సాంబయ్యకు ఇవ్వాలని రాయపురపు సాంబయ్యకు అన్ని కులస్తులు మద్దతు ఇవ్వాలని మహబూబాబాద్ రాయపురపు సాంబయ్యను పార్లమెంట్ టికెట్ అధిక మెజార్టీతో గెలుపొందించాలని పార్లమెంటు ఎస్టి రిజర్వ్ కావునఎరుకల కులస్తులకు అవకాశం ఇవ్వాలని రాజకీయ నాయకులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు పార్టీ పెద్దలకు అందరికీ ఎరుకల కులస్తులు వారికి విజ్ఞప్తి చేస్తున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కోనేటి లడ్డు,రాయపురం నర్సయ్య, కేతిరి శ్రీకాంత్, తిరుపతి శీను, అంగడి రమేష్, రాయపురం రవి,బీరువాడ బక్కయ్య, ఎరుకల కులస్తులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓను సన్మానించిన ఎంపిటిసిలు



కురవి పిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): నూతన ఎంపిడిఓ గా భాధ్యతలు స్వీకరించిన వీరబాబు ను ఉమ్మడి కురవి మండల ఎంపిటిసిలు మార్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్,వైస్ ఎంపిపి దొంగలినర్సయ్య ఎంపిటీసిల ఫోరం అధ్యక్షులు అడిగల దేవేందర్, బోజ్యానాయక్,భాస్కర్, పోతుగంటి వెంకన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్విజ్ పోటీలో

# బాలుర మొదటి స్థానం



మహాదేవపూర్, ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ సూర్య: మండల స్థాయి క్విజ్ పోటీలను బొమ్మాపూర్ పాఠశాలలో నిర్వహిం చారు, క్విజ్ పోటీలలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో మహాదేవపూర్ బాలుర విద్యా ర్థులు మొదటి స్థానం సాధించగా. అంబట్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల బాలికల బాలుర విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు,గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు,2013నుండి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న బొమ్మాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శంకర్, విజేతలకు బహుమతులు స్పాన్సర్ చేసిన ఉపాధ్యా యులు మడ్క మధు లను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సారంగపాణి, రామకృష్ణ, రవీందర్, లచ్చన్న, మేనక, రజిత, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

### వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ పంజా కల్పన

### అనాథ బాలలకు ఆసరాగా నిలిచి మానవత్వాన్ని చాటాలి

### మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి

వర్ధన్నపేట(మేజర్ న్యూస్ సూర్య) : అనాథ బాలలకు చేయూతనందిస్తున్న బాల వికాస సేవలు అభినందనీయమని వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ పంజా కల్పన అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాల వికాస సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వికాస పిల్లల జన్మదిన వేడుకల కార్యక్రమానికి వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ పంజా కల్పన, మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వికాస పిల్లలతో కలిసి అతిధులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం పంజా కల్పన మాట్లాడుతూ బాల వికాస సేవలు అమోఘమని,ఎన్నో ఏళ్ళుగా అనాధ పిల్లలను చేరదీసి వారికి అండగా ఉంటూ వారికి విద్యా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థ వ్యవస్థాపకురాలు బాల థెరిసా జింగ్రాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు ఇతరులకు ఎంతోకొంత సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. బాల వికాస సంస్థకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వికాస బాలల కోసం కల్పన ఐదు వేల రూపాయలు విరాళం అందజేశారు. తాను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలనను అందించాలనే దృఢ సంకల్పంతో ఎంపీ గా పోటీ చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు.అందరు తనకు అండగా ఉండి సహకారం



అందించాలని కోరారు.

### అనాథ బాలలకు ఆసరాగా నిలిచి మానవత్వాన్ని చాటాలి

అనాథ బాలలకు అండగా నిలిచి మానవత్వం చాటాలని మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి అన్నారు.ఇతరులకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులో దొరకదని ముఖ్యంగా అనాధ బాలలకు,అనాధ వృద్దులకు సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా ఐదు వేల రూపాయలు విరాళం అందజేశారు.అనంతరం వికాస పిల్లలు, బాల వికాస ప్రతినిధులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ తోటకూరి రాజమణి,మాజీ ఎంపీపీ కన్నం స్వరూప, బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ లత,బాల వికాస ప్రతినిధులు రాణి,ఫాతిమా, సుకన్య, రమ,ఉపేంద్ర,శోభ,అనురాధ,స్వాతి,తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



పరకాల, ఫిబ్రవరి 19, సూర్య న్యూస్ : పరకాల పట్టణంలో సోమవారం పరకాల మండల ఆరేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని పరకాల ఆరే కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఎడ్డే రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు నాగుర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్స్ కు పండ్ల పంపిణీ చేశారు. బస్టాండ్ సెంటర్ వద్ద ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగుర్ల రాజేశ్వర్ రావు, అడగాని జనార్ధన్ రావు, ఈజ్జిగిరి రాజేందర్, వాడికారి శివాజీ, మటికే శ్రీనివాస్, బదారగాని రాకేష్, లడే సంపత్, ఎండిగే శ్రీనివాస్, సాంబశివరావు, వీరబాయి, సంతోష్



తదితరులు పాల్గొన్నారు.

## డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : డిజిపి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించేందుకు సోమవారం మేడారం వెళుతుండగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిథి గృహానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి రవి గుప్త ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందచేశారు. అనంతరం డిజిపి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## సొమ్ము కేంద్రానిది...సోకు రాష్ట్రానిది

### ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనులు చేయాలి

### బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి






వర్ధన్నపేట (మేజర్ న్యూస్ సూర్య) : సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది అనే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఉందని,ప్రజా పాలన పేరుతో ఆర్భాటాలకు గత ప్రభుత్వాల మీద నిందలు వేయడానికి మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనులు చేయాలని బిజెపి జిల్లా నాయ కులు కుందూరు మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో పరిపాలన కొనసాగిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తన కోట కింద అందించాల్సిన నిత్యవసర సరుకులను పంపిణీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం మాత్రమే ఇస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని దాదాపు రెండు సంవత్సరాలు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వ కోటా కింద ఇవ్వాల్సిన ఒక గింజ బియ్యం గాని ఇతర సరుకులు గాని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు అని అన్నారు.కానీ రేషన్ షాపుల ముందు ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఒక గింజ కూడా ప్రజలకు ఉచితంగా ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ముందు ఆర్భాటంగా ఫ్లెక్సీల ను ఎలా ఏర్పాటు చేస్తుందని మండిపడ్డారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిత్వ శాఖ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని విమర్శలు గుప్పించాడు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం న్యాయంగా పేద ప్రజలకు నెలనెలా ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బియ్యాన్ని లేదా ఒక రూపాయికి కిలో బియ్యాన్ని అమలు చేసి పేద ప్రజల కడుపు నిండే విధంగా పనిచేయాలని లేదంటే చేయని పనులకు ప్రచారాలు చేసుకోవడం మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యాన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుండాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి తప్ప ప్రజలకు ఇప్పటివరకు ఒరిగిందేమీ లేదని హనీమూన్ పీరియడ్ ముగించుకొని నేతలు నియోజకవర్గాల్లో దృష్టి సారించి ప్రజల కష్టసుఖాలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.